క్లుప్తంగా

బియ్యం అందజేత



బియ్యం అందజేస్తున్న నాయకులు

గన్నేరువరం: మండలంలోని మాదాపూర్ గ్రామంలో పోతుగంటి మల్లవ్వ ఇటీవల మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను ఆదివారం బీజేపీ నాయకులు, గ్రామస్తులు పరామర్శించారు. అనంతరం యాభై కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గంగాధర తిరుపతి, బూత్ అధ్యక్షులు కన్నా మనోజ్, సంజీవ్, రాము, అంజి, అంజిరెడ్డి పాల్గొన్నారు.

బోరుబావికి మరమ్మతు చేయాలి



మరమ్మతులకు గురైన బోర్‌వెల్

చొప్పదండి: మండలంలోని కాట్నపల్లి గ్రామం ఎస్సీకాలనీలో ఇరవై రోజులుగా బోరుబావి పని చేయడం లేదని, మరమ్మతులు చేయాలని గ్రామానికి చెందిన అన్నివర్గాల నిరుపేదల సంఘం అధ్యక్షుడు సుంకె దుర్గాప్రసాద్ అధికారులను కోరారు. కాలనీ ప్రజల నీటి అవసరాలను తీర్చే బోరుబావి రోజులు గడుస్తున్న మరమ్మతులకు నోచుకోవడం లేదని అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలన్నారు.

పనులు పరిశీలన



పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రసమయి

శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు మత్స్యగిరీంద్రస్వామి కల్యాణ మండపం నిర్మాణ పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్‌పై ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం దేవదాయశాఖ నుంచి రూ.36 లక్షల నిధులు మంజూరు చేసిందని, పనుల్లో జాప్యం చేస్తే సహించేది లేదన్నారు. గడువు లోపు పనులు పూర్తి చేయాలని చైర్మన్ మల్హార్‌రావును ఆదేశించారు.

పుస్తెమెట్టెలు అందజేత

రామడుగు: మండల కేంద్రానికి చెందిన ఈగ మల్లమ్మ-నర్సయ్య కూతురు వివాహానికి ఆదివారం గ్రామానికి చెందిన తోట కృష్ణ స్వర్గీయులు తోట బుచ్చమ్మ,వెంకటయ్యల జ్ఞాపకార్థం పుస్తెమెట్టెలు అందజేశారు.

గన్నేరువరం: మండలంలోని పారువెల్ల గ్రామానికి చెందిన కరీంనగర్ డెయిరీ పాల ఉత్పత్తిదారుడు ఎల్లాల మల్లారెడ్డి కూతురు వివాహానికి డెయిరీ సూపర్‌వైజర్ గాజుల లక్ష్మీనర్సయ్య, డైరీ చైర్మన్ యాళ్ల రాజిరెడ్డి, డైరెక్టర్లు హాజరై పుస్తెమెట్టెలు అందజేశారు.

విద్యుత్ వైర్లు తొలగించాలి



మాట్లాడుతున్న గుర్రం భూమారెడ్డి

చొప్పదండి: పట్టణంలోని పదోవార్డులో ఇళ్లపైఉన్న విద్యుత్ వైర్లను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. వార్డులో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను మాజీ ఎంపీపీ గుర్రం భూమారెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇళ్లపై 11కేవీ విద్యుత్ తీగల తొలగింపు, స్తంభాల మార్పు సమస్యను స్థానిక ప్రజలు భూమారెడ్డి కి వివరించారు. ట్రాన్స్‌కో ఏఈ భూమయ్య దృష్టికి సమస్యలను తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించాలని కోరారు. వెంట కొత్తూరి నరేశ్, భూమయ్య, గంగారాం, తిరుపతి, గంగరాజు, మల్లేశం, ఆనంద్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవానికి సిద్ధం

చిగురుమామిడి: మండల కేంద్రంలో పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం భవనాన్ని సోమవారం హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ ప్రారంభించనున్నారు. కార్యక్రమానికి కరీంనగర్ డైయిరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వర్‌రావు హాజరవుతారని చిగురుమామిడి పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షుడు పన్యాల శ్రీధర్‌రెడ్డి తెలిపారు. చిగురుమామిడిలోని రైతు వేదికలో సోమవారం ఎమ్మెల్యే కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేస్తారని తహసీల్దార్ ముబీన్‌అహ్మద్ ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాల లబ్ధిదారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

ఆధ్యాత్మికం



ఇందుర్తిలో ఎల్లమ్మతల్లి బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

వైభవంగా శ్రీవేంకటేశ్వరుని జాతర

మానకొండూర్‌రూరల్: మండలంలోని శ్రీనివాస్ నగర్‌లో ఆదివారం శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవ జాతర వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జెడ్పీటీసీ శేఖర్, సర్పంచ్ పృథ్వీరాజ్ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, ఎంపీటీసీలు కవిత, సులోచన, ఎరవేణి ఆంజనేయులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఇందుర్తిలో ఎల్లమ్మతల్లి..

చిగురుమామిడి: మండలంలోని ఇందుర్తి గ్రామంలో రేణుక ఎల్లమ్మతల్లి జాతర ఘనంగా నిర్వహించారు. మూడు రోజులుగా నిర్వహిస్తున్న జాతర ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మహిళలు నెత్తిన బోనాలతో డప్పుచప్పుళ్లు, బైండ్ల కళాకారుల జమిడిక వాయిద్యాల మధ్య ఊరేగింపుగా ఆలయానికి వెళ్లారు. అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అందె స్వరూపస్వామి, లక్ష్మి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ గాదె రఘునాథరెడ్డి, గౌడ సంఘం అధ్యక్షుడు గట్టు మొగిలి, ఆకుల శ్రీను, చెప్యాల మురళిమనోహర్, దుంబాల వెంకటేశ్, బుర్ర సత్యనారాయణ, తీగల శ్రీనివాస్, అరవింద్, మురళి పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపన

చొప్పదండి: మండలంలోని దేశాయిపేట గ్రామంలో ఆదివారం పోచమ్మ బోనాలు, బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలు నిర్వహించారు. ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. సంస్కృతి సాంప్రదాయాలకు తెలంగాణ నిలయమని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. గ్రామంలోని మహిళలు బోనాలతో ఆలయానికి తరలివచ్చి మొక్కులు సమర్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చుక్కరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెల్మ మల్లారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ గుంట రవి, తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

వెదిరలో పోచమ్మ బోనాలు

రామడుగు: మండలంలోని వెదిర గ్రామంలో ఆదివారం గౌడ కులస్తుల ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఎల్లమ్మ పట్నాల కార్యక్రమంలో భాగంగా ఇంటింటి నుంచి మహిళలు నెత్తిన బోనాలను ఆలయానికి తరలివెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.

వైభవంగా బీరప్ప ఉత్సవాలు

రామడుగు: మండలంలోని వెలిచాల గ్రామంలో ఆదివారం బీరప్ప ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీరప్ప దేవుడికి గ్రామానికి చెందిన కుర్మ, యాదవ కులస్తులు ప్రత్యేకంగా బోనాలను ఆలయానికి తీసుకెళ్లి మొక్కులు చెల్లించారు. బీర్ల పూజారులు బీరప్ప పట్నం వేశారు. ఉత్సవాల్లో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

హనుమాన్ శోభాయాత్ర

శంకరపట్నం: మండలంలోని కన్నాపూర్ గ్రామంలో ఆదివారం హనుమాన్ శోభాయాత్రను హనుమాన్ మాలధారణ భక్తులు ఘనంగా నిర్వహించారు. మహిళలు మంగళహారులతో తరలివచ్చి పూజలు చేశారు.



మానకొండూర్‌రూరల్: రథాన్ని లాగుతున్న ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు

ముత్తారంలో రథోత్సవం

శంకరపట్నం: మండలంలోని ముత్తారంలో సీతారామచంద్రస్వామి రథోత్సవం ఆదివారం వైభంగా నిర్వహించారు. ముత్తారం, ఏరడపల్లి కేశవపట్నం గ్రామాలతో పాటు ఇతర గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

ఘనంగా ఆంజనేయస్వామి కల్యాణ మహోత్సవం

హుజూరాబాద్: పట్టణంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో ఆదివారం కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈసందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు అవదానుల భాస్కరశర్మ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కల్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.



కన్నాపూర్‌లో హనుమాన్ శోభాయాత్ర



హుజూరాబాద్: కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



రామడుగు: పోచమ్మ బోనాలతో వెళ్తున్న గౌడకులస్తులు



శంకరపట్నం: రథోత్సవంలో మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు



రామడుగు: వెలిచాల గ్రామంలో బీరప్ప ఉత్సవాలు

వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం



సీఎం, కేటీఆర్, పాడి కౌశిక్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న వాకర్స్

హుజూరాబాద్: పట్టణంలోని హైస్కూల్ క్రీడా మైదానాన్ని మినీ స్టేడియంగా చేస్తున్నందుకు ఆదివారం హుజూరాబాద్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. రూ.10 కోట్ల నిధులతో హుజూరాబాద్ హైస్కూల్ గ్రౌండ్‌ను మినీ స్టేడియంగా మార్చటం ద్వారా క్రీడాకారులకు ఎంతోమేలు జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వేముల గోవర్ధన్, చింతిరెడ్డి శ్రీనివాస్‌రెడి, ఉపాధ్యక్షురాలు డాక్టర్ గంద్ర లీలారావు, కోశాధికారి ఎండీ అబ్దుల్ మతిన్, సంయుక్త కార్యదర్శి కంది శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు యాదగిరి పోలోజు శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయ కులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

ఘన నివాళి



చిగురుమామిడి: చిన్నముల్కనూర్‌లో విశ్వకవి రవీంద్రనాథ్ఠాగూర్ జయంతి



నివాళి అర్పిస్తున్న ధర్మజాగరణ నాయకులు

చిగురుమామిడి: మండలంలోని చిన్నముల్కనూర్ గ్రామం తెలంగాణ తల్లి చౌరస్తాలో ఆదివారం విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకుడు పిడిశెట్టి రాజు ఆధ్వర్యంలో రవీంద్రనాథ్ ఠాగూర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో వడ్డేపల్లి ఆనంద్, కన్నోజ్ రాహుల్ గాంధీ, చెల్పూరి రమేశ్, దామెర అనిల్‌కుమార్, మారెల్ల సదయ్య, రాజు, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామ ప్రధాన చౌరస్తాలో అల్లూరి సీతారామరాజు వర్ధంతిని ధర్మజాగరణ సమన్వయ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎడవెల్లి నర్సింహరెడ్డి, ధర్మజాగరణ సమన్వయ విభాగం నాయకులు మహిపాల్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, చాద రమణారెడ్డి, గంగారెడ్డి, పాకాల రాములుగౌడ్ పలువురు పాల్గొన్నారు.

రామడుగులో ఉచిత వైద్యశిబిరం



రామడుగు: రోగులను పరీక్షిస్తున్న వైద్యులు



హుజూరాబాద్‌లో..

రామడుగు: మండల కేంద్రంలో ఆదివారం న్యూజెమిని వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా 500 మందిని పరీక్షించి మందులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పంజాల ప్రమీల, మాజీ సర్పంచ్ జగన్ మోహన్‌గౌడ్, వైద్యులు షోయెబ్, ఖదీర్, సరిత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

హుజూరాబాద్: పట్టణంలోని హైస్కూల్ క్రీడా మైదానంలో హుజూరాబాద్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కూరపాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో ఉచిత మెగా డయాబెటిక్ వైద్య శిబిరం, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా జనరల్ ఫిజీషియన్ డయాబెటాలజిస్ట్ ఎండీ డాక్టర్ జి. మధుకర్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు చేశారు. రక్త, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేముల గోవర్ధన్, చింతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షురాలు డాక్టర్ గంద్ర లీలారావు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, కోశాధికారి ఎండీ అబ్దుల్ మతిన్, సంయుక్త కార్యదర్శి కంది శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు యాదగిరి పోలోజు శ్రీనివాస్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వాకర్స్ క్లబ్ అధ్యక్షుడిగా కుమార్



చీకట్ల కుమార్

చొప్పదండి: చొప్పదండి వాకర్స్ క్లబ్ నూతన అధ్యక్షుడుగా చీకట్ల కుమార్ ఆదివారం జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. గౌరవ అధ్యక్షురాలుగా బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం కరుణ, ఉపాధ్యక్షులుగా మహేశుని మల్లేశం, అనుమల్ల రమేశ్, ప్రధాన కార్యదర్శిగా తాటిపెల్లి అంజయ్య, సంయుక్త కార్యదర్శిగా ఎండీ జహీర్, కోశాధికారిగా దూస రాము, సలహాదారులుగా ఇంద్రసేనారెడ్డి, సంజీవ రెడ్డి, లింగయ్య, భూమయ్య, లక్ష్మి నర్సయ్య, ఆనందంలు నియామకమయ్యారు.

విశ్వకర్మ చిగురుమామిడి మండల కన్వీనర్, కో కన్వీనర్‌ల నియామకం



గొల్లపల్లి సదాచారి

చిగురుమామిడి: బీజేపీ చిగురుమామిడి మండల విశ్వకర్మ విభాగం కన్వీనర్‌గా చిగురుమామిడికి చెందిన గొల్లపల్లి సదాచారి, కో కన్వీనర్‌గా నవాబుపేట్ గ్రామానికి చెందిన కొండపర్తి శ్రీనివాస్‌ను నియమిస్తూ విశ్వకర్మ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు పూసాల బ్రహ్మచారి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారని బీజేపీ మండల అధ్యక్షుడు దుడ్డేల లక్ష్మినారాయణ తెలిపారు. చిగురుమామిడిలో విలేకరులతో మాట్లాడుతూ... విశ్వకర్మ విభాగాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వెంట బీజేపీ మండలశాఖ ఉపాధ్యక్షుడు పోలోజు సంతోష్‌కుమార్ తదితరులున్నారు.

14న హిందూ ఏక్తాయాత్ర



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

శంకరపట్నం: హిందూ ఏక్తాయాత్రను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కోరారు. మండలంలోని కొత్తగట్టు గుట్టపై ఆదివారం హిందూ ఏక్తా సన్నాహక సమావేశంలో మాట్లాడారు. 14న హనుమాన్ జయంతి సందర్భంగా కరీంనగర్‌లో నిర్వహించే హిందూ ఏక్తాయాత్రలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్‌కుమార్ పాల్గొంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అనిల్, గడ్డం నాగరాజు, వెంకట్‌రెడ్డి, జైపాల్, నరేందర్, ఆదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మానకొండూర్‌రూరల్: హిందూ ఏక్తాయాత్రకు నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని బీజేపీ మానకొండూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి గడ్డం నాగరాజు పిలుపునిచ్చారు. వెంట మండల అధ్యక్షుడు రాపాకప్రవీణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్‌ఎంపీ, పీఎంపీల కమిటీ



నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

హుజూరాబాద్‌రూరల్ : పట్టణంలోని ప్రతాపసాయి గార్డెన్‌లో ఆదివారం ఆర్‌ఎంపీ, పీఎంపీల(రూరల్ మెడికల్ ప్రాక్టిషనర్) అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఆర్‌ఎంపీ, పీఎంపీల మండల అధ్యక్షుడు పంజాల తిరుపతిగౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా సంఘం ఆదేశాల మేరకు మండల గౌరవ అధ్యక్షుడు సుంకరి మాధవరెడ్డి, మండల అధ్యక్షుడు పంజాల తిరుపతిగౌడ్ ఆధ్వర్యంలో సంఘం సభ్యుల సమక్షంలో మండల ప్రధాన కార్యదర్శిగా సొల్లు మహేందర్, కోశాధికారిగా గొడిశాల సదానందను ఏకగ్రీవంగా నియమించామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌ఎంపీ, పీఎంపీల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు



ప్రత్యేక పూజల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేశ్, తదితరులు

తిమ్మాపూర్: మండలంలోని నుస్తులాపూర్ గుండ్లచెరువుపల్లెలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, సర్పంచ్ రావుల రమేశ్ ఆధ్వర్యంలో పోచమ్మ ఆలయ ప్రతిష్ఠాపనోత్సవంలో భాగంగా ఆదివారం పోచమ్మ తల్లికిబోనాలు తీశారు. మహిళలు ఇంటికో బోనంతో ఆలయానికి వెళ్లి నైవేద్యం సమర్పించారు. శివసత్తుల పూనకాలు, యువకుల నృత్యాలు, డప్పుడప్పుళ్లు, డీజే మోతలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఒగ్గు డోలు దరువులు, బైండ్ల వాయిద్యాలు అలరించారు. సర్పంచ్ రావుల రమేశ్ సుమారు రూ.5 లక్షల సొంత ఖర్చులతో విగ్రహ ప్రతిష్ట చేయించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బేతి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ కొత్త తిరుపతిరెడ్డి వార్డు సభ్యులు గట్టయ్య యాదవ్, బాలయ్య కొండయ్య కనకయ్య ఆలయ చైర్మన్ సురేష్ కనకారావు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడొద్దు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఇల్లందకుంట: రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతోందని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు వంగ రామకృష్ణ అన్నారు. హైదరాబాద్ సరూర్‌నగర్ మైదానంలో సోమవారం జరిగే యువ సంఘర్షణ సభకు సంబంధించిన పోస్టర్ ను మండల కేంద్రంలో నాయకులు ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. నీళ్లు, నిధులు, నియామకాల్లోయువతకు న్యాయం చేయాలనే సంకల్పంతో నిర్వహించే బహిరంగ సభలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ పాల్గొని యూత్ డిక్లరేషన్ ప్రకటించనున్నారని తెలిపారు. జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాలకు చెందిన విద్యార్థి, యువత, నిరుద్యోగులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మొలుగూరి సదయ్య, గూడెపు ఓదెలు, శనిగరపు రాము, మర్రి వీరారెడ్డి, మంకు ఐలయ్య, అన్నారపు సాయి విజేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు మారపల్లి వంశీ, పెద్ది శివ, గుండారపు సాయి, జిల్లెల సందీప్ రెడ్డి, ఎన్ఎస్‌యూఐ నాయకులు పసునూటి అన్వేష్, మధు పాల్గొన్నారు.